# దారి

యెలాపూర్తి చేశారోమ్ మెడిసిన్ సీటురావటమే గగనం. పరిశీలిస్తే టెక్నికల్ కోర్సులన్నీ బ్రహ్మవిద్యలాగానూ! హిమాలయ శిఖరారోహణంలాగానూ అయినాయి కోచింగ్ సెంటర్లో చేరి, క్లాసెస్‌కి హాజరైనా మెడిసిన్‌లో సీటు అందని మ్రాని పండే అయిందోయీ యెనభై పైగా తొంభై పైగా మార్కులొచ్చినవారి లిస్టే పాములాగా వున్నదట లాభంలేదని ముక్కి మూలిగి మాస్టర్ డిగ్రీ తెచ్చుకున్నాను కాని దానివల్ల పెద్దలబ్ధి లేదనితేలింది, యమ్. ఫిల్‌గానీ, డాక్టరేట్‌గానీ తెచ్చుకోవాలిట ఆబాటలో యెన్ని ఒడిదుడుకులున్నాయో దేవుని కెరుక గెలవాలంటే ప మేమిటో! ముందు గైడ్‌ని పట్టుకోవాలి కిచెన్‌లోకి నెడ్తుందో తెడ్డు చేతికొస్తుందోనని వెనుకాడుతున్నాను అన్నది సరోజిని.

సరోజినీ నిరుపమా జతకత్తెలు ఒకయీడువారు జూనియర్ కాలేజీకి గుడ్‌బై చెప్పేదాకా సహాధ్యాయులు అక్కడ విడిపోయారు నాటికి నేడు కలిశారు బీచీ ఒడ్డున పార్కులో రాతి బెంచ్‌మీద కూచున్నారు చల్లగాలికి సాయంత్రం ఆరుగంటలైంది బీచీ విహారానికి వచ్చినవారు మిక్కుటంగానే వున్నారు

చల్లగాలీ. సముద్రపు హోరూ తినుబండారాలమ్మేవారు ఆనందమిస్తుయి గేటు దగ్గరబండీ మీద సింధీ వర్తకుడు సోమసీలు, పూరీకూరా అమ్ముతున్నాడు మొక్కజొన్నపొత్తులు కాల్చి అమ్ముతున్నారు.

కుండపగలేసినట్టు చెప్పాలా! డొంకతిరుగుడుగా చెప్పాలా నాజూగ్గా చెప్పాలా? అని నవ్వింది నిరుపమ.

యెలా చెప్పినావనరే అందులో కిటుకు తెలియాలి ప్రస్తుత కాలంలో కిటుకులు తెలియకే కోరికలు వమ్మవుతున్నాయని తెలుసుకున్నాను మంచి ఉద్యోగం కావాలనుకోటం గొంతెమ్మ కోరికే అని చిరునవ్వునవ్వి సరోజిని, నిరుపమ బుగ్గగిల్లి అన్నది, అప్పుడే. బుల్లి క్లినిక్ రన్ చేస్తున్నావే నిరుపమా దానికి పెట్టుబడిపెట్టాలే మనం మధ్యతరగతే. మర్యాదలకె ఆచారాలకే సున్నాకి సున్నా హళ్లీకిహళ్లీ బాంక్ మొహం మనం చూడం చెప్పుదూ,

దారికనిపించిందో యీసరోజినమ్మా ఆవారినవెళ్లే మెట్లు కంటబడ్డాయి. గబగబా యెక్కాను దైవదర్శనమైంది. యేమి కావాలి? అన్నాడు దేవుడు, మెడిసిన్లో సీటుకావాలి అన్నాను, దేవుడు నవ్వి సీటిప్పించగానే అయిపోదేయువారం అన్నాడు.

ముందిప్పించుదేవా? తరవాత సంగతి తరవాత చూసుకుంటాలె అది పుట్టి ట్రెయినింగైగా తరుమానిన్ను చూడవస్తా అని తీయగా నవ్వాను అర్థమైనట్టు తలపంకించి, దేవుడూ నవ్వి వరమిచ్చాడు.

ఐసీ కొంత అర్థమైంది నిరుపమా ఫిక్షన్లాగాచెప్పావే నువ్వన్న మూడువద్దతులూగా వే మరి దేముడూ పూరికెనే వరమివ్వడే అని సందేహం వెలిబుచ్చింది సరోజిని,

ఫిక్షన్ అని కనిబెట్టావుగా తక్కినది వూపించగలవనుకున్నాను మాస్టర్ డిగ్రీ కొట్టావేమరి అని నవ్వింది నిరుపమ.

డిగ్రీకెంలే హవాలాకేసులో కెళ్లాను సరోజినీ నవ్వింది నిరుపమయింకానవ్వింది. మరింకేం బెటర్ జీకె రాంగ్ రోడ్ దాన్

స్టాండింగ్ ఎట్ ది కార్నర్- అనిసామెత అడినచ్చి, తప్పుడు త్రోవ తొక్కాను.

ఐ. సి. అవరం వాడా వేంగిరువమా?

పరియైనవదమే వాడాను సరోజినమ్మా రాంగ్‌రోడ్ అంటే తప్పుడు త్రోవే బాగానవ్వింది నిరుపమ అనవ్యా శ్లేషలాగా వున్నది సరోజినికి,

అంతసాహసమా? రాంగ్‌రోడ్డుకి గూడా మిట్టపల్లాలుంటాయె జీవితపేమీ పూలబాటగాదు డింకీకొట్టకుండా డిగ్రీకొట్టావా? గమ్యంచేంవు అడిగిలిసిందే నిదానంగా చూసింది సరోజిని,

యే ఆడదాని విలువ ఆఆడదాని దని ఓగడుగ్గాయి సామెత యేర్పరచాడు త్రికరణశుద్ధిగానమ్మి, నిర్మలమైన మనస్సుతో దేవుని ఆరాధిస్తే అయినే డింకీలులేకుండా దరిజెరు స్తాడు మామేకం శరణంవ్రజ అన్నాడుగాదా పరమాత్మ అపర మాత్మడే దరి చేర్చే పద్ధతులు చు శాస అని నిరుపమ ఆకాశం వేపు చూసి, దణ్ణంపెట్టి, కళ్ళుమూసి, కళ్ళుతెరిచి సరోసినిని సెట్టుతూ విరగబడినవ్వింది.

సరోజిని నవ్వి సరిగాకూచున్నది.

బావున్నది రాంగ్‌రోడ్ అంతగానమ్మి నిర్మలమైన మనస్సుతో దేవుని దరి జేరావన్నమాట.

అన్నమాట పేదస్సు వయోగించావే మిత్రమా.

అంతగొప్పవాడా అదేముడుకి! సరోజిని ఆశ్చర్యపో యింది,

గొప్పవాడేమరి చిల్లరదేవుళ్ళను నేననమ్మాను మూల రాట్నీ నమ్ముతాను పెసగొని రేగుపండ్లగొన మౌక్తికమాల్ లదోసినట్లు పెక్కురుఒక్కదైవముల లేమరుగొల్చెదరట్లగా దయా! మొక్కిన నీకె మొక్కవలె, మోక్షమొసంగిన నీవె యీవలెన్ అన్నాడు గాదా భద్రాచల రామదాసు,

ఐసీ భద్రాచలరాముడు నిన్ను స్టేట్స్‌కి పంపుతానన్నాడా దానికి పరిదానమెంత? ప్రశ్నతోపాటు అభినయం గూడా పట్టింది సరోజిని.

గభిక్కిన సరోజినివేపున చూసి నిరుప కుడి చెయ్యి ఆడిస్తూ అన్నది నీకు స్టేట్స్‌కి వెళ్లాలని వున్నట్లున్నదె నీకు తెగింపు బుద్ధివున్నదా? యేట్లో దూకమంటే కళ్లుమూసుకుని దూకగలవా? ముందా సంగతి తేలాలి నీనమ్మకమీద వుంటుంది భద్రాద్రిరాముని తోడ్పాటు ఆరులక్షలకి తానీషా నించిరసీదు తెచ్చి రామదాసుకిచ్చాడు గదా భద్రాద్రిరాముడు.

సపోజ్ దూకగలననుకో అదియేరుగదా దారికానరాదేమో అన్నది సందేహంగా.

ముందు తగినంతసాహసం వున్నదాలేదా తెల్చుకో దారి అదే కనబడుతుంది. సాహసేలక్ష్మి అన్నారు అని లేచింది నిరుపమ చేతివాచీ చూపిస్తూ అన్నది.

పోదాంలే యెనిమిది కావస్తున్నది జనం వచ్చిపడుతున్నారు మనం గమనించలేదు,

సరోజిని నిరుపమచేయి అందుకుని లేచింది.

[[*]]